క్లుప్తంగా

వైభవంగా శ్యామలాంబ జాతర

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక రోడ్డుకంర్రైలుబ్రిడ్జి సమీపంలో ఉన్న శ్యామలాంబ అమ్మవారి 40వ జాతర మహోత్సవాలు ఆదివారం సాయంత్రం వైభవంగా జరిగాయి. అమ్మవారి జాతర ఆలయ నిర్మాణకర్త బత్తిన అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. డప్పువాయిద్యాలు, గరగనృత్యాలతో అమ్మవారిని పురవీధులలో ఊరేగించారు. భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

రేపు ఏపీటీఎఫ్ 80 వసంతాల వేడుక

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): మండపేట మండలం తాపేశ్వరంలో ఏపీటీఎఫ్(ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) 80 వసంతాల వేడుకను మంగళవారం నిర్వహిస్తున్నట్టు ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ ఆదివారం తెలిపారు. రాజేశ్వరి కల్యాణ మండపంలో జరుగుతున్న ఈ వేడుకను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా విశ్వేశ్వరుని కల్యాణం

కడియం: మాధవరాయుడుపాలెంలోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర స్వామివారి కల్యాణం ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. స్వామివారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి, విజయ దంపతులు కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

యువ సమాజ్ కార్యాలయం ప్రారంభం


కార్యాలయం ప్రారంభించిన ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: పేద బడుగు బలహీన పీడిత వర్గాల తరఫున ఉద్యమించేందుకే యువ సమాజ్ కార్యాలయాన్ని ప్రారంభించడం అభినంధనీయమని ఎంపీ, వైఎస్సార్‌సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక దానవాయిపేటలో డాక్టర్ కార్తీక్ సింగంపల్లి యువ సమాజ్ కార్యాలయాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ సింగంపల్లి, వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి, మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ పాలిక శ్రీను, గౌతమీ జీవ కారుణ్య సంఘం చైర్మన్ బర్రే కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోసికుమార్‌కు సన్మానం

ధవళేశ్వరం: గౌరవ డాక్టరేట్ పొందిన వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసికుమార్‌ను ఆదివారం ధవళేశ్వరం కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కాపు సంఘ నాయకులు వేగిశెట్టి కోదండరామారావు, సాధనాల చంద్రశేఖర్(శివ), నిమ్మకాయల భీమేశ్వరరావు, శ్రీరంగం బాలరాజు, మెండా రాజేష్, మెహర్ తదితరులు పోసికుమార్‌ను సన్మానించారు.

ఎన్నికల శిక్షణ కార్యక్రమాలకు సర్వం సిద్ధం


సమావేశంలో పాల్గొన్న దినేష్‌కుమార్

రాజమహేంద్రవరం సిటీ: సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ కు సిద్ధం చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ దినేష్ కుమార్ ఆదివారం తెలిపారు. సోమవారం నుంచి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని కోసం ఆర్ట్స్ కళాశాలలోని 12 రూములను ఉపయోగిస్తున్నామన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషను ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా శిక్షణ ఇస్తామని, శిక్షణకు వచ్చే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తమతో ఎన్నికల నియామక ఉత్తర్వులు తీసుకొని రావాలని వారి పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఫారం-12 ను తీసుకుంటామన్నారు. శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వహించవలసిన విధులు, ఈవీఎంల వినియోగం, మాక్ పోల్ ఎలా నిర్వహించాలి, పోలింగు రోజున ఏం చేయాలి అనే విషయాలను తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు పిఎం సత్యవేణి, డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీ రమణ, తహసీల్దారు అర్బన్ కె.ఆంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎ.వినూత్న, డిప్యూటీ తహసీల్దార్లు, సెక్టర్ అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది, తహ సీల్దారు కార్యాలయ సిబ్బంది, ఎన్నికల విధులకు కేటాయించిన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యూత్ అన్నదానం

కడియం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కడియపులంక అంబేడ్కర్ యూత్ అన్నదానం చేసింది. దివ్యాంగులు, మహారోగులకు భోజనసదుపాయాలు ఏర్పాటు చేశారు.

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

- మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ
- గ్రామగ్రామాన జయంతి వేడుకలు
- విగ్రహాలకు నేతల నివాళులు
- రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎంపీ భరత్ పిలుపు


మోరంపూడిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ


గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం రూరల్ : స్ఫూర్తి ప్రదాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయసాధన దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన వెంకటనగరం గ్రామంలో గ్రామకమిటీ ఆధ్వర్యంలో కాతేరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ సాకా సురేష్‌బాబు ఆధ్వర్యంలో, మోరంపూడి సెంటర్‌లో పార్టీ నాయకులు చీరారాజు ఆధ్వర్యంలో, బొమ్మూరులోని రాజవోలురోడ్, అరుంధతీపేటలో ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులరెడ్డి, 18వ డివిజన్‌లో అంగాడి సత్యప్రియ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలలో వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరి పద్మలత, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, పార్టీ నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం మండలంలో..

రాజమహేంద్రవరం రూరల్ : మండలంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. బొమ్మూరులోని 220 కేవీసబ్‌స్టేషన్ వద్ద ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ ఏ.గురుబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈ కె.విజయకుమార్, ఉద్యోగ సంఘనేత పొన్నుమాల రవి, ఏడీఈలు కె.విజయకుమార్, శివరామకృష్ణ,అశోక్, జేఏఓ కెవి.రమణ, కె.నవీన్, హాట్‌లైన్స్ శ్రీనివాస్, బందులరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేతాజీనగర్‌లో..

బొమ్మూరు నేతాజీనగర్‌లో ఎలక్ట్రికల్ సత్తిబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ నాయకులు డాక్టర్ రాచర్ల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో చదలవాడ క్షేమకుమార్, వి.లజపతిరాయ్, వెంకటేశ్వరరావు, ఎల్ఐ సిబాబు, ఎల్‌వీ ప్రసాదరావు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

కాతేరులో బీజేపీ ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని కండెల్లి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ యానాపు యేసు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ ఆలోచనలు ప్రగతికి సోపానాలు

ప్రకాశం నగర్ : రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన ఆలోచనలు దేశ ప్రగతికి సోపానాలుగా నిలిచాయని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 15వ వార్డు తాడితోట రెల్లి పేటలోని గుత్తుల రమణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు 200 మంది మహిళలకు రౌతు చేతుల మీదుగా చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.వినూత్న, నక్కా శ్రీనగేష్, ఎస్‌వీ శ్రీనివాస్, చక్కా వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు వాక చర్ల కృష్ణ, ఈత కోట బాపన సుధారాణి, నాయకులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో..

కంబాలచెరువు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఎస్పీ పి.జగదీష్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీలు పి.అనిల్ కుమార్, ఎస్ఆర్ రాజశేఖర్ రాజు, టి.సర్కార్, ఎల్.చెంచిరెడ్డి, డీఎస్పీ ఎస్‌బీ డి.ప్రభాకర్, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.రఘురాం పాల్గొన్నారు.

ఎస్‌కేఆర్‌లో..

అంబేడ్కర్ జయంతి వేడుకలు శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.రాఘవ కుమారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ..

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, కాంపిటీటివ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జీవీఎస్.నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్‌వీ.రమాదేవి మాట్లాడుతూ రాజ్యాంగ రచనాకమిటీ అధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో..

ఆర్ట్స్ కళాశాలలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీశైలశాస్త్రి, ఎకడమిక్ సెల్ సమన్వయకర్త డాక్టర్ బి.సంజీవ్, ఎన్ఆర్‌సీ సమన్వయకర్త సంజీవ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి.మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

కడియంలో..

కడియం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని మండలంలో పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. దుళ్ల అంబేడ్కర్ సెంటర్‌లో ఆయన విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. నాయకులు పాల్గొన్నారు. పొట్టిలంకలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. రిపబ్లికన్ పార్టీ నాయకులు నక్క వెంకటరత్నరాజు, నక్కా చంటిబాబు, బడుగు సత్తిబాబు, సోడాబత్తుల చంటి, రేమళ్ళ ఏసు, నక్కా ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కడియం, వేమగిరి, కడియపులంక, వీరవరం, మురమండ, జేగురుపాడు తదితర గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో..

ప్రకాశం నగర్: వైఎస్సార్ సీపీ నాయకుడు టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో క్వారీ మార్కెట్ నుంచి లాలా చెరువు వెళ్లె రోడ్డు సుబ్బారావునగర్ వద్ద అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు డాక్టర్ అనసూరి పద్మలత, దెయ్యాల రాజు, దొంతిమళ్ల వీర్రాజు, మడగల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావు పేటలో ..

స్థానిక మూడో డివిజన్‌లోని సుబ్బారావుపేటలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు నక్కా నగేషలు ముఖ్య అతిథులుగా హాజరై, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో పయనించాలి

ధవళేశ్వరం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని మంత్రి చెల్లుబోయిన వేణు పిలుపునిచ్చారు. ధవళేశ్వరం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, లాక్‌లైన్ క్వార్టర్స్ వద్ద జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లాక్‌లైన్ క్వార్టర్స్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. ధవళేశ్వరం క్వారీకెనాల్ రోడ్డు, బస్టాండ్ సెంటర్‌లో జరిగిన జయంతి వేడుకల్లో డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు నంబూరి రవి, గూటం రాజు, సాధనాల చంద్రశేఖర్(శివ), ముత్యాల పోసికుమార్, శ్రీరంగం బాలరాజు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

సీటీఆర్ఐ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన దిశగా ప్రతీ ఒక్కరూ నడుం బిగించి ముందుకు నడవాలని రాజమహేంద్రవరం ఎంపీ, సిటీ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ పిలుపునిచ్చారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలో పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాలలో ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. నగరంలోని గోకవరం బస్టాండు వద్ద మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక 1, 5, 32, 15, 13, 41, 37, 42, 47, 46, 49, 50 తదితర వార్డుల్లో నిర్వహించిన అంబేడ్కర్ జయంత్యోత్సవాల్లో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఎంపీ అభ్యర్థి గూడూరి పార్టీ కార్యాలయంలో ..

అంబేడ్కర్ ఏ ఒక్కరికో సొంతం కాదని, ఆయన అందరివాడని రాజమహేంద్రవరం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో..

అంబేడ్కర్ ఆశయాలను ఆచరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ దినేష్‌కుమార్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కంబాలచెరువు శాఖలో ఎస్‌బీఐ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతృత్వంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. అనంతరం పే బ్యాక్ టు సొసైటీ కార్యక్రమంలో భాగంగా రైస్ గ్రైండర్లు కుక్కర్లు, సీలింగ్ ఫ్యాన్లు స్థానిక రాజమహేంద్రవరం ఎస్సీ బాలికల వసతి గృహం, ఎస్టీ బాలుర వసతి గృహానికి వితరణ చేశారు.

బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ సంఘం

రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం నాయకులు అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు సారథ్యంలో ఆదివారం సంఘ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు కె.కె.సంజీవరావు, సంఘం పెద్దలు మేడిశెట్టి తాతబ్బాయి, సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ ఎల్.వి.ప్రసాదరావు, నాయకులు కోనాల లాజర్, నక్కా రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పార్టీ కార్యాలయంలో


డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ జగదీష్


49వ డివిజన్‌లో పాల్గొన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి తదితరులు


ధవళేశ్వరం బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి వేణు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేషన్ కమిషనర్ దినేష్‌కుమార్

49వ డివిజన్‌లో మహా అన్న సమారాధన

అంబేడ్కర్ జయంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మాసా రామ్‌జోగ్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, ఏపీ ఆర్ఐ ఈసీ ఎస్సీ ఎస్టీ చైర్మన్ శ్రీ కోలమూరు ప్రభాకర్ రావు, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆరిఫ్ హాజరయ్యారు.


ధవళేశ్వరం క్వారీకెనాల్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు


బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో


బొమ్మూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ గురుబాబు


ఎస్‌బీఐ ఆధ్వర్యంలో బహుమతుల అందజేత


దుళ్లలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కళా దీక్షా గురువులకు సత్కారం

సత్కరించిన కలెక్టర్ మాధవీలత


గురువులను సత్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత తదితరులు

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): దేశీయ వారసత్వ సంపదగా నిలిచే భారతీయ సాంప్రదాయ కళలను భావితరాలకు అందించే క్రమంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం అని కలెక్టర్ మాధవీలత అన్నారు. ఆదివారం కలెక్టర్ విడిది కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ×కళా దీక్షా గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ నేటి యువత మన జాతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే కళా రీతులను ప్రోత్సహించేలా ఆయా కళా రీతులను నేర్చుకునే ప్రయత్నం చేయడం స్వాగతీయమన్నారు. ఆ క్రమంలో పిల్లల్లోని అభిరుచిని గుర్తించి ప్రోత్సాహం అందిస్తున్న గురువులు, తల్లిదండ్రులు చొరవను కలెక్టర్ ప్రశంసించారు. గురు శిష్య పరంపరను కొనసాగించే ప్రయత్నంలో భాగంగా కళ దీక్ష వార్షిక కార్యక్రమాన్ని పురస్కరించుకుని, × హరికథ × ప్రాచుర్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించటానికి నిర్వహిస్తున్న ఏడాది శిక్షణా కార్యక్రమం కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించామని కూచిపూడి నాట్య గురు కళారత్న డాక్టర్ ఎస్పీ భారతీ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గురువులని దుశ్శాలువాతో కలెక్టర్ సన్మానించడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి హరికథకు చెందిన పురాణం విజయలక్ష్మి, సహా గురు రమాదేవి, కూచిపూడి నాట్యకారిణి డా ఎస్పీ భారతీ, సుదర్శన్‌లను సన్మానించారు. అనంతరం శిక్షణ తరగతులు హాజరవుతున్న చిన్నారులను కలెక్టర్ మాధవీలత అభినందించారు.

మానవత్వమే అసలైన మతం


వేమగిరి బౌద్ధ ఆరామాన్ని సందర్శించిన ఉమర్ ఆలీషాకు స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు జగదీశ్వరరావు

కడియం: కులం, మతం, ప్రాంతం, భాషాబేధాలనేవి కేవలం మానవునిలో అంతర్లీనంగా ఉన్న మానవత్వంతో దూరం చేయవచ్చునని పిఠాపురం శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా అన్నారు. ఆదివారం వేమగిరి కొండపైగల గల బౌద్ధ ఆరామాన్ని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా సందర్శించారు. బౌద్ధారామానికి వచ్చిన పీఠాధిపతికి ఆరామ పర్యవేక్షకులు జగదీశ్వరరావు స్వాగతం పలికారు. వేమగిరి బౌద్ధ ఆరామము ప్రత్యేకత, అభివృద్ధి తదితర వివరాలను పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషాకు తెలిపారు. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ మానవునిలో సహనం నశించడానికి, స్వార్థం పెరగడానికి ఈర్ష్య, అసూయ, ద్వేషం తదితర రాక్షస గుణాలే కారణమని అన్నారు. సర్వ జీవుల్లోనూ ఉన్న ఈశ్వర తత్వాన్ని గ్రహించగలిగితే సర్వం ఈశ్వర మయమే అన్నారు. అంతా మనది, మనం అన్న భావనతో చూడగలిగితే ఈ సృష్టి అంతా భగవత్స్వరూపమే అన్నారు. కక్షలు, కార్పణ్యాలను వీడి తోటివారికి ఎవరైతే చేతనైన సహాయం అందివ్వగలరో వారే పరిపూర్ణ మానవతా మూర్తులని, అటువంటి వారే లోక కల్యాణానికి మార్గదర్శకులు అవుతారని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, రేఖా ప్రకాష్, యంఆర్‌కే రాజు, పుల్లా కల్కిమూర్తి, వడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కళాగౌతమిలో రమాదేవి, సందీప్‌లకు సత్కారం


కళాగౌతమిలో రమాదేవి,సందీప్‌లను సత్కరిస్తున్న కవులు

ప్రకాశం నగర్ : కందుకూరి వీరేశలింగం నాటక సమాజంలో కళా గౌతమి ప్రతి రెండో ఆదివారం నిర్వహించే రచయితల సమావేశంలో కవులు రచయితలు పాల్గొని చైత్రమాస శోభపై కవితలు వినిపించారు. ఈ సమావేశంలో డాక్టరేట్ అందుకున్న తాత సందీప్, రమాదేవిని కవులు రచయితల ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కి నివాళులర్పించారు. డాక్టర్ అద్దేపల్లి సుగుణ రాసిన సుగుణ శతకం పుస్తకాన్ని వ్యవస్థాపకులు బీవీఎస్ మూర్తి ఆవిష్కరించారు.

జన హృదయాలను గెలిచిన జగనన్న పాలన

- ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్
- వైఎస్సార్ సీపీలో భారీ చేరికలు


పార్టీలో చేరిన యువకులతో ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీ అంటే పేదల పార్టీ, పేదల ప్రభుత్వమని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. ఆదివారం నగరంలోని 50వ డివిజన్‌లో టీడీపీ, జనసేన పార్టీల నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరిన యువకులను ఎంపీ భరత్‌రామ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. టీడీపీ నేతలు మేయర్లుగా పనిచేశారు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీలుగా పనిచేసి నగరానికి ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అద్భుత నగరంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోనే నగరానికి గుర్తింపు పొందేలా చేస్తానన్నారు. నేను చేసిన అభివృద్ధి నచ్చితేనే ఓటు వేయమని కోరారు. రాజమండ్రి లోక్‌సభ వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యేగా తననూ గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. పెదబాపన్న రాజు, మల్లిడి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి, ఆళ్ల నాగబాబు, బొర్ర వెంకన్న, పితా గణేష్, కావూరి దుర్గాప్రసాద్, పడాల చిన్నారెడ్డి, తోట దుర్గ, ఎం చంద్రశేఖర్, రమేష్ మిత్ర బృందం పెద్ద ఎత్తున పార్టీలో చేరారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

రూరల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తేజ్‌భరత్


సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ తేజ్‌భరత్

రాజమహేంద్రవరం రూరల్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పీఓలు, ఏపీఓలకు మాస్టర్ ట్రైనర్ అందజేసే శిక్షణ సులభంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా ఉండాలని రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్‌భరత్ స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం కవలగొయ్యి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో పీవో, ఏపీఓలకు శిక్షణ ఇచ్చే ఎంఎల్‌టీలతో ఆయన ముందుస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ సోమవారం జరిగే మొదటి శిక్షణా కార్యక్రమంపై ముందుగా అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పీవోలు 335 మందికి, ఏపీవోలు 443 మందికి వెరసి రిజర్వ్ స్టాఫ్ తో కలిపి 774 మంది ఎన్నికల సిబ్బందికు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణకు అందరూ హాజరుకావాలన్నారు. అదే సమయంలో వారి నుంచి ఫారం-12లను కూడా స్వీకరించాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులు బాధ్యతలపై జేసీ సూచనలు ఇచ్చారు. శిక్షణా తరగతులకు హాజరయ్యే ఎన్నికల అధికారులు, సహాయ అధికారులు శిక్షణ స్థలం చిరునామా సులభతరంగా తెలుసుకునేందుకు మార్గంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ వీఎంలకు ఇన్‌చార్జిగా నియమించిన గ్రామ సర్వేయర్లకు తగిన సూచనలు అందించి శిక్షణ ఇచ్చే క్రమంలో తీసుకోవాల్సిన కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇతర అనుబంధ విధులు నిర్వహించే సిబ్బంది ఎపిక్ వెరిఫికేషన్ బృందాలు, డిజిటల్ అసిస్టెంట్‌ల విధులు బాధ్యతలపై తగిన సూచనలు ఇచ్చారన్నారు. శిక్షణ అనంతరం ఎన్నికల నిర్వహణపై మూల్యాంకన పరీక్షలో అధికారులు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సాయిబాబు, రూరల్ తహసీల్దార్ వై.కె.వి.అప్పారావు, కడియం తహసీల్దార్ బి.రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.